అభినవసరస్వతి

సంపుటం 5. | జానపాడు ప్రమాదీచ సం॥ కార్తీకమాసము | సంచిక 11.

గ్రంథస్వీకారము.

1 ఆంధ్రచరిత్ర విమర్శనమను వీరభద్రీయఖండనము, 2 క్రైస్తవభజనకీర్తనలు, 3 శృంగారకంకణము, అను గ్రంథములు మాకార్యస్థాన మలంకరించినవి. వీనిపై మా యభిప్రాయము ముందు దెలుపబడును.

మిత్రవిజ్ఞప్తి

అయ్యా,

కాళ్ళకూరి నారాయణరావుగారూ!

ది 21, 28 సెప్టెంబరు 1913 సం॥ "హితకారిణి"లోని మీ "రోజుమంచిదనిపట్టపగలే కన్నమా" అనుస్థూలదృష్టివ్యాసమును జూచితిని. అందుమీరు "నాయీసంశయమును నివారింతురుగాక" అని చదువరులను గోరుటయేకాక తుట్టతుదనన్నుద్దేశించి కొంత వ్రాసియున్నారు. సత్యమునకును, వాత్సల్యమునకును, ఆశ్రితత్వమునకును, న్యాయైకదృష్టిగలచో పరస్పరసంబంధముండనేరదు. ప్రకృతమువధరింపుడు 'అష్టభాషలకు" అనుపద్యము సర్వశూన్యశతకములోనున్నను అదితిరుపతిశాస్త్రిగారి కవిత్వమేను. ముమ్మాటికి వారిదేను. దానికిటో లెముగాధ కలదు. మీరు కవులు, ధారనుబట్టియే నిర్ణయించుకొనవలసినవారు, ఇకనైనా ఆవిచారణచేయండి. వృథాగా పొరబడకండి, ఈయంశమునునేను గుంటూరిసీమముద్రణమునకు పూర్వమే యెరుగుదును. గాన మిత్రభావముతో మీకుదెల్పుచున్నాను. ఈయాధారముపలన మీ పోతిరాజు లక్ష్మీనరశింహముగారి "శ్రీవంతం" అన్నవ్రాత బ్రతుకదు.

చిత్తగించండి

బందరు
23-10-13

ఇట్లు,
కృత్తివెంటి గంగరాజు.

శ్రీ రామచంద్రాయ నమః

—— o ——

ల వి త్ర ము

(శేషాద్రిరమణకవులచే వ్రాయఁబడినది.)

దిగంతవిభ్రాజమాన యశోధురంధరులును, సుకవితావిశారదులును, నిరుపమానపాణినీయవ్యాకృతిచణులును ఉభయభాషారసప్రవచనాసమానులునగు బ్ర॥శ్రీ తిరుపతివేంకటేశ్వరకవుల "తవిటిరొట్టె" యనుచిన్న పొత్తమును నందఱితోపాటు మేముపరించి కల్పనకభినందిచితిమి. అందలియంశములలో ఖండనయోగ్యప్రసంగమేమియునుగానరామి నిన్నఁగాక మొన్న ప్రకటించిన 'తవిటిరొట్టెఛాందసమను" పొత్తమునందీసందర్భము లెట్లు చర్చింపఁబడెనో యనుదురాశతో వైళమపరించి తత్కాలజన్యమగువిచారమున పరనజనితపాపపరిహారార్థముగా నొకవిమర్శన వ్రాయు మమ్ము సహృదయులు మన్నింతురుగాక.

ఉత్కృష్టదశయందుండి భాషాపోషణకు కంకణముఁధరించిన మహాకవులతో నిరర్థకవైరమూనుపండితమ్మన్యులు, వితండవాదులు, వృథాభిమానులు, పరశ్రేయోఽసహనులు, నాంధ్రభాషాసతిరాజావలంబనముగనున్నప్పుడె విజృంభించియుండ భాషాంతరరాజన్యపాలితమగు నిక్కాలంబున లేరనుట యసమంజసము కాననే మహాకవులుతమయశోధన సంరక్షణార్థమై కుకవులను తస్కరులనిర్మూలింపఁదమజీవితకాలమును సార్థకము చేయుచున్నారు పెళపెళకర్ణకఠోరముగ, తిట్టిపోసి తమవిమర్శనలలో స్వీయనామము ప్రకటింపసిగ్గిలి సర్వజ్ఞులమని నిరవసరవిషయావలంబనులై పెన్గులాడుచు వృథాభిమానులైకాలముగడుపు కొందఱు వ్రాయువిమర్శనలు నామమాత్రముననే గుణములవెల్లడించు. అట్టివానిలో "బూడిదెగుమ్మడికాయ" యొకఁటి ఈగ్రంథరాజమునకె తవిటిరొట్టెఛాందసమను నామాంతరముగలదు. ఇందు రచయితనామము లేదు. విమర్శలక్షణము లేదు వాదనిలిట్టులు లేవు. వాడినగుణములు లేవు. ఇది కేవలముగ హృదయస్థమగునీర్ష్యా వెళ్ళఁగక్కుకొన వ్రాసినదనియే పలువురుజవాబువ్రాయరైరి. ఈయనామ

క గ్రంథకర్తగారు తమనామము తాము గోపనముఁ జేసికొనినను మా యంతరాత్మకు గోచరులె. ఇందలి దూషణలకు తిరుపతి వేంకటేశ్వరులె యుద్దిష్టులు ఇందున్న తిట్లు రేనాటిసీమవారినోటినుండియే వినవలెను దీనినుండియే చదివితిఁ వలయును. ఐన విరళింతుము.

1 ఏకుపులో ఎడమచేయి. 2 తి॥ వేంకటేశ్వరుల తెలివితిట్లలో తెల్లవారె. 3 పిచ్చిపుట్టినవారు. 4 కుక్క. నక్క. పంది. యనిన నేమిచేయగలరు. 5 దేబెకథలు ముష్టివి. 6 రోఁకటిపాట 7 పండ్లకొఱుకుడు రేమో 8 మీానిస్సారపుఁ వ్రాతలనుగంటు. 9 గిల్కుగోలుపద్యములు. 10 స్వకుచమర్దనములు. 11 స్వాతిశయాహంకారప్రకటనలు. 12 నిక్కులు, 13 బుద్ధిహీనునిలక్షణము.

ఇవినాల్గుకాగితములోని ప్రసంగములో స్థూలదృష్టింశోవీక్షించిన దూషణవాక్యరాజములు. ఇట్టివాటినన్నింటి చర్చింపనెంతుమేని మఱియొక ప్రతిలిఖించుకొనుటయె యుక్తము ఏలయీాయవ్యక్తప్రసంగదూషణమొనర్పవలయునో? ఏలదిట్టవలయునో మనయనామకగ్రంథకర్తగారికి గోచరముకాలేదు. ఈతిట్లంబట్టి రచయిత గ్రామ్యుఁడని వెల్లడియగుచున్నది. పరమాత్ముఁడే బుద్ధిమాంద్యులకు స్వల్పుఁడై కానవచ్చుచుండ మనుష్యమాత్రులగు మహాకవుల్ యన్యాపదేశవక్తలకు శాఖాభిమానులకు స్వల్పులవలెనె కానవత్తురు భావికాలముననిట్టి మహనీయులుద్భవింతురనియే-భర్తృహరి. "ఉత్తాస్స్యుఃకుపరీక్షకైర్న మణయోయాయై రర్ఘతః" అనిలిఖించెను. ఇట్టిభావాంతరముల గ్రహింప సహనశక్తియుఁ బాండితియు, ధర్మరతియు సత్యాభిమానము సంపూర్తిగనుండవలయు-ఏదిలేని బూడిదెగుమ్మడికాయగారు సత్యము నెట్లువెల్లడింపగలరు వీరొకసాహెబుగారికతలో నపానవాయువుల ధ్వనివర్ణనయు మలమూత్రచర్చయు చక్కఁగఁ జేసిరని జనశ్రుతిగలదు. అట్టిలోకోత్తర తార్కికభావజ్ఞచూడామణియగు గుమ్మడికాయగారు సరసులనెట్లు మెచ్చుకొందురు "రత్నం సమాగచ్ఛతి కాంచనేన" యన్నట్లు తమకుతగినవారల తామాహ్లాదింతురు. అజాగళస్తనసగోత్రులు మెచ్చిన నెంతో మెచ్చకుండిననంతియె. ఈవిషయమునందలి గుట్టుమే మేలబయలు పెట్టవలయు. గురిగింజసామెత యేవీరికన్వయించుచున్నది. తిరుపతి వేంకటే

శ్వరుల నీగుమ్మడికాయగారెన్ని తిట్టినను, ఎట్టివ్యాజములఁ గల్పించినను వారియశస్సునకు మాత్రము వీరు నైల్యము సంపాదింపఁజాలరు. తుదకు కుళ్ళుజోకు గుమ్మడికాయ సామెత సార్థకముగాను వృథాభిమానముతో తిట్టినలాభము లేదు తమిటిరొట్టెఁ గూడ తిట్టుచేయుందురా? అందులకు మీయంతరాత్మయే సమ్మతింపదు అందలివిషయము వేరు, సందర్భము వేరు ప్రస్తావము వేరు. అయ్యాశితమవిషయము మేయని ఘనగుమ్మడికాయగారు భ్రమపడినను విమర్శింపవలసినట్లోవ వేఁదు. యుక్తాయుక్తములెఱుంగని గుమ్మడికాయగారూ- గారూ !! ఇంకమీయల్పపాండిత్యముతో మహాకవులపైకిపోఁకుఁడు - అనుభవశూన్యముగ శ్రీరంగనీతులఁ దెల్పకుఁడు. తెలియని విషయమున జోక్యము కల్పించుకొనకుఁడు తిట్లుగు పాండిత్యమునకు దూరము. నేటికిపట్టణవాస నాగరికత లభించినను పూర్వపుజన్మస్థానమందలి ప్రాగ్రచన కే మాత్రపు కలుఁగ లేదను జయపత్రమును అందకుఁడు. మీధుయుక మందతలంచితిరేని త్రోవలనేకములు కలవు. కాన్పురదూషణవలన లభించునని మాత్రము తలంపకుఁడు. మాకంతెత్తాను జ్ఞానవిషయము పుట్టించిన వయోవృద్ధులు భాషాపోషకుల పైకసమర్థతతో దూఁకిన వీరాయపకీర్తి రామచంద్రార్యస్వాముల యగు. గుణముగ్రహించుఁడు. లేదా తిట్టుఁడు

సీ॥ విబుధమాన్యుండయి విశ్రుత పద్యాభి
రాముఁడై సద్గుణ ధాముఁడగుచు
వెలసిన తిరుపతి వేంకటేశ్వరుని భక్తి
ప్రపత్తులతో స్తుతించి మాను
పూర్వపుణ్యంబునఁ బొందినారము
తత్ప్రసాదమ్మైన, వశసనాయ్యమగుచుఁ
దనరారు తమిటిరొట్టెను చాలిలోనికి
గుమ్మడికాయ యొక్కటి లభించె
తే॥ కే॥ నద్ది ఛేదించి భక్తురై నట్టివారికేట
నిందోపహరింపఁగా నెంచినార
మిట్టితరిని లక్షిత మెంతేని పాయా
పదును గాపున నావేలవులయాగ్యతిక॥ 1

IV

చ॥ తప్పుడని రొట్టెయంచుఁ బ్రమదంబునఁ గోడియటంచుఁ బ్రౌఢతన్
మిప్పులఁ దొలంగఁ ద్రోచి కవిమిత్రులు గాథవచింప దోసమే
యప్పురరసజ్ఞులౌ సుకవులందఱు మున్ను రచింపలేదె మా
ర్దవ వచనాభిరామముగ రాజిలు నిట్టి ప్రబంధరాజముల్॥ 2

సీ॥ పంచతంత్రంబున పక్షిమూషికము
కుక్కనుగూర్చి సల్పినకథలు లేవొ?
రామాయణంబున గ్రద్దనుగూర్చిన
యప్రౌఢకథయొక్కఁ డల్లఁబడదొ?
భారతమందున వాయస హంసల
పోరులకత యొండు పొసఁగదొక్కొ?
భాగవతాదులఁ బరికింపఁ గల్పనా
కథల విధానంబు గానరాదొ?
గీ॥ ఇన్నిటికి లేని దోసంబు లెట్టులబ్బె
తవిటిరొట్టెకు బాపురే దానికంటె
గడిమి బూడిదెగుమ్మడికాయ మేటి
దగుమ వాకొన నోరెట్టులాడెనొ? గద॥ 3

చ॥ తిరుపతివేంకటేశ్వరులు రొట్టెలతో మఱి తిట్ల తిండులో
పెరిమ గలారలంచు తగవే వచియింపఁగ వారువీరు చేతం
పరితనమూని తిట్టిన జవాబు లిఖించిరి గాంచియొనినీ
తిరిపపు వ్రాతలన్ మాటల దిద్దుకొనందగుగాదె సుమ్మరీ॥ 4

చ॥ అధములు ప్రాజ్ఞులౌ సుకవులందఱొ? ఉందఱో? యుండిరిందులో
ప్రథితులఁగూర్చి యీజగమె వాకొనుచుండ వృథా వివాదముల్
పృథుగతి పెంచికొంచు నొక పీఠికవ్రాయుచు వాడిపెద్ది శ్వం
నధములు దిట్టఁజూతురె? వినందగునే యటు దిట్టిపోసిరన్॥ 5

చ॥ అవసరమేమి లేని విషయంబున జోక్యముఁ దాల్చి ప్రాజ్ఞులౌ
కవులనుగూర్చి వెట్టిగను గల్పనలన్ బొనరింపనేల పై
తప్పుడన రొట్టెయంచు వితథంబగు వాదనఁబూనఁనేలనో? గు
క్కఫు మఱిపందివంచు నసఁగాఁ బనియేమొకొ? ధీరమాలికిన్॥ 6

ఉ॥ పేరిమె గుహాస్థలిన్ సుకవి వీర మదేభములన్ హరించి నె
త్తురుఁ గడుపాఱఁ గ్రోలి కఠోరముగా నిదురించు సింగములన్
గరము నదల్చి లేపితిరి కాండ్రని పైఁబడెఁ బిష్టపేషణ
స్ఫురణల వెల్లఁజూపినను బోవునె తత్ఫలమెల్లఁ జూపకే ॥ 7

చ॥ ఒకరిని దిట్టలేదు మరియొక్కరి జోక్యము నందలేదు కొం
కక తముఁదిట్టి పీఠికలఁ గల్పనఁజేయు మొగాలసిగ్గుకై
ప్రకటనచేసి రొట్టియనుబంచిరి, నేఁటిభయంబు ముందు తోఁ
పకయ తొలంగుటేమిటికొ వాకొన నూనితివేల గుమ్మడీ॥ 8

తే॥గీ॥ కీర్తినార్జింపనెంచిన కృతులవ్రాసి। పేరు గానఁగ నౌను' గర్విం
చిరంచు విజ్ఞపీఁగెదరంచును వెజ్జితిట్లు । తిట్టినంతనె లోభమే
దిట్టలకును॥ 9

ఉ॥ క్రిందను మీఁదనుంగనక త్రేలిన బ్రేలుడుకుల్ జవాబు వ్రా
యం దలపోయరాదు బుధులట్టి దురాగతమెల్లఁజూచి ఛీ
యందురు చింపివేయుదురహంకృతిమాన్పుదు రప్రశస్త వా
గ్బృంద విదారణంబె వచియించెద మన్యము వ్రాయుమెత్తుఁ దే॥

చ॥ నిరుపమ రూపవైన తరుణీమణి గన్పడ నెన్నియెన్నియో
పరుసము లాడుచుండెదరు పాపులు సత్కవివైన యట్టి ధీ
వరుఁడొకఁడున్న దుష్కవులు వాదన దూషణఁ జేయుచుందు రా
తెలివులభించె గుమ్మడికి తిట్టఁగ బూనెను ప్రాజ్ఞమండలిన్॥ 11

తే॥గీ॥ కోడలికి బుద్ధిచెప్పి అంకునకు నత్త। గారు దయచేయునట్టుల
కానిపోని కొన్ని శ్రీరంగనీతులుపన్ని తిట్టఁ। గాఁ దొడంగితె
గుమ్మడికాయ కవుల॥ 12

సీ॥ కవిచక్రవర్త్యాఖ్య గలవారలను మిట్టిపడుదు
రంచని వెజ్జివల్కు పల్కి
నిరుపమ శతవధాన రచనా కౌశలులరు
మీసముల్ దువ్వుదురని గేరి
కవిరాజ బిరుద సంకలితులౌ వారిని
విజ్జివీగుదురంచు గుజ్జుజూపి

రసవత్కవిత్వ నిర్మాతల పగటివేషపు
వాంధ్రుడటంచు గోష్ఠ్యమున దూఱి
తే॥ గీ॥ జల్పములనాడి గర్వసంస్తంభులగుదు
రంచు దూషించితివిగదా? యంధ్రభాష
పోషణము చేయువారలఁ బోవనాడి
యెట్టిసంస్కార మొనరింతు వీవు చెపుమ॥ 13

మ॥ మలమూత్రంబు లపానవాయువులు సౌమ్యంబుల్ గదా యంచు నో
పలుకన్ రానివటంచెఱుంగక యొకబ్బంబందు వ్రాయంగఁ జే
తులు నీకాడెనుగాని రొట్టెకథ చేఁ గోమోదసంధాన ని
స్తుల గంభీరవచఃకదంబయుతమై తోఁపంగఁ బోదేలనో॥ 14

సీ॥ ఆత్మార్థమైన బ్రహ్మాభిఖ్య వాడెడిరీతిని
మఱచి చరింపఁగలఁడు
కుందబృందారక మందారమనురసోక్తిని
భావదారిద్ర్య మునఁగలఁడు
గురుల దూషించెడి కుకవులతోఁ గూడి
ప్రేల్మిడితాళముల్ వేయఁగలఁడు
పాశ్చాత్యు లల్లునవలలఁ గొండాడఁ గా
దంబరినిన్ దిట్టతలపఁగలఁడు
తే॥ గీ॥ పేరుచెందిన కవుల గర్వించిరంచు
దూఱగలఁడు ప్రశస్తులతీరుఁజూచి
యోర్వలేరఁక వినయోక్తులుగ్గడించు
నదిర గుమ్మడికాయ గారంద నందు॥ 15

చ॥ ఘనకవితాప్రచారుఁడు సకల్మషుఁడై చెలువారు భట్టహ
ర్షుని సువచో మరందమును గ్రోలఁగఁజాలక వెఱ్ఱిమొఱ్ఱి వ్రా
తను లికియింప గుంటుపలి ధన్యకులుండగు సోమయాఖ్య ధీ
ఖనినిన దీసివేయడె నిగారపు వాగ్రచనా కలాపుఁడై॥ 16

చ॥ ఒకనవలన్ లికించి యదియొప్పిదమైనదటంచునన్ ముగిం
పక కవులన్ వృథా తెగడి పైనొక గుమ్మడికాయఁదీసి యం

దకట లికింపరాని వెడఁగంతెయు చేర్చి యవామకత్వమే
టికి భారతుంటబూనితో! కడింటిగా సత్కవులెల్ల నవ్వఁగన్॥ 17

సీ॥ ఆంధ్రపాండిత్య మింతైన లేమినిగదా
పేరు చెందినవారి దూఱుచుంట
లోక విజ్ఞానంబు లోకువాటనుగదా
బొబ్బిలికతలను పొగడుచుంట
సంస్కృతమందు ప్రశస్తి లేమినిగదా
కాదంబరిని వెక్కిరించుచుట
ఔచితి యీరీతిదని యెఱుఁగమిగదా
బలిమి సద్ధోహాయువుల దలఁచుట

తే॥ గీ॥ ఇట్టి సర్వజ్ఞమౌళి నేనేఘనుండ
ననుచు కడుబిఱ్ఱుమాపిన నణఁపకుండ
ప్రాజ్ఞులెల్లరు సైతు రే పదరుఁబోతు
తనము పాండిత్యవిషయమందున నిలచునె?॥ 18

చ॥ అన వినరానిమాటలదురాగతమంచనుకోకఁ బల్క నె
మ్మనమున నెంచు పత్రికల మానకఁ బేర్మిలికించు నేరినో
యనఁగఁదొడంగు! గాని యకటా! మన గుమ్మడికాయ ద్రుళ్ళబో
తును కొనకుండఁ జేయువికటాత్మికమై కనుపూ ముఖోక్తము॥

చ॥ అవమతిఁగో మహాకవులయందున దోసము తెచ్చి పెట్టి శా
ఖ వెలయజేయువారల వికారము భారము గూర్చుచుంట వై
ష్ణవులము మేము కొండొక విచారము జేసి వృథా వివాద సం
భవక విదూషణోక్తులను వల్లుల దెంచితి మూఁచుకుంటగన్॥

గుంటూరు,
1—9—1913

ఇట్లు పండితవిధేయులు,
దూపాటి తిరుమల శేషాచార్యులు,
వేంకట రమణాచార్యులు,

ఇత్యాద్యప్రస్తుతములును గర్హ కఠోరములును వాడిన యీతీ ని వ్రాఁతను విమర్శించినప్రయోజన మేమి, ఇంతకన్న నీచెడువ్రాతను శైలింబట్టియేని గుఱితింపక ప్రకటించి ప్రజల నానందింప సమకట్టిన సువర్ణలేఖాపత్రికను విమర్శించుట గొంత యుక్తమగును గాని యంత కన్న మిన్న లనిపించుకొనుచున్న "కృష్ణా, ఆంధ్రపత్రిక" లోనగునవియే విమర్శనకు నిలువనిదశలో నున్నప్పు డీసువర్ణలేఖ యెట్లు నిలువఁ గలుగును. "మహాగజాః పలాయంతే మశకానాంతు కాకథా" కావున నందులకుఁ బూనక పత్రికాధిపతులకుమాత్రము భవిష్యత్కాలప్రవ ర్తనాచార్యకప్రాయమగు నొకింతవక్తవ్యాంశము నిందుఁ బ్రకటించి విరమించుచున్నారము.

తటస్థులగు నోపత్రికాధిపతులారా?

పూర్వకాలపు యుద్ధములయందు విమానచరు లెట్టివారో? నేఁటిసంగరములయందు మీరును నట్టియున్నతస్థానమున కర్హులు, వా రు వృథాపవాదములను బ్రచురించినట్లు పురాణాదులవలనఁ దెలియఁ బడదు. మీరట్లు ప్రకటించుచున్నట్లు మీమీపత్రికలవలన స్ఫుట మగుచునేయున్నది. అంతమాత్రమున మీరు శోచ్యులు గారు. దివ్య చక్షుష్కులగు దేవతలకుంబోలెఁ జర్మచక్షుష్కులగు మీకు దూర దేశసమాచారములయందలి సత్యాసత్యములు నిర్ణయింప శక్యము గా క పోవచ్చును. అక్కతన నట్టివార్తనైనను మీరు ప్రచురించుచుండ వచ్చును. ఇంతమాత్రమున మీకు శోచ్యత్వము నెవ్వఁడుగాని యా పాదింపఁడు. ఇఁక నేమనఁగా? వ్రాయసకానివ్రాఁతలోని ప్రల్లదము లవలన నేమి శైలివలన నేమి వాఁ డెట్టివాఁడో, ఎందులకు వ్రాయు చున్నాఁడో ఇత్యాదివిషయములు భాషాపాండిత్య మంతగా లేని పా

మరులకు సయితము కొంచొకబోధపడుట సుకరము, అట్టిస్థితిలో మీరు భాషావిషయమునఁగూడ నిది మంచి, యిది చెడ్డ అని నిర్ణయింపఁదగినంత తెల్వితేటలుగల్గి కూడఁ దప్పుడుకూఁతలవ్యాసముల నేల ముద్రించెదరు. చేయిగాలినవెనుక నాకుల నేల పట్టికొనియెదరు ఇది యేటి ప్రకటనమని యడిగినమీఁద సమాధానము లేక గ్రుక్కల నేల మ్రింగి తూష్ణీంభావ మవలంబించెదరు. తగినంత జాగరూకతగనే పత్రికలు నడుపుఁడు. యశమందుఁడు. మీయశమునకు భంగము కలిగించువా రెవరేని మీభృత్యులలో నున్నచో నవ్వారిని మందలింపఁదగురీతిని మందలించుకొనుఁడు. మంచిమార్గమునకుఁ ద్రిప్పుకొనుఁడు. ఇలామీమూలమున మే మెన్నికాగితములు వ్రాయ వలసివచ్చినదో చూచితిరా? మాచేఁ బ్రశ్నింపఁబడి మీరు వ్రాయునుత్తరములు మమ్ముఁ దృప్తి పఱిచినను లోకము నెట్లు తృప్తి పఱుపఁగలవు. వాని నన్నిటిని మేము ప్రకటింప వలసి వచ్చినచో నెంత ప్రయాసమో విచారింపుఁడు. మీయుత్తరములలోనివ్రాఁతలకును నిటీవల మీపత్రికలలోని వ్రాఁతలకును గల పరస్పరవిరుద్ధముల నొకసారి మీరే విచారించి కొనుఁడు పైఁగా మీలోఁ గొందఱు ప్రకృతకాలమున విద్యాతారతమ్యచర్చకై హేలగాఁ గలహించుకవులను కోళ్లనుగాఁ జిత్రించి, “వీరికి బుద్ధిలేదు”. లోనగు నికృష్టోక్తులను వ్రాయ సాహసించుచున్నారు. ఉభయకక్షులకును సంబంధించిన ఘనులను గుక్కలుగాఁ జిత్రించుచున్నారు. బాగుగఁ జర్చించినచో నీకలహములను బెంచినది మీరు కాక మఱెవ్వరు? ఏతప్పులతడకవ్యాసములనో మీరు ముందు ప్రకటింపకున్నచో శ్రీమాన్ వంకిపురం కృష్ణమాచార్యులు, బి,యే. యల్,టీ గారి వంటివారు వ్రాఁతకేల దిగుదురు? అట్టి ఘనునివ్రాఁతలు

ప్రకటనార్హములు మీ కేలకాకపోయె? పైని జెప్పంబోవు నీకల హాభివృద్ధి మీవలననే నైనచో మీవ్రాసిన చిత్రపువ్రాఁతలో మీ కేస్థానము ప్రాప్తమగునో విచారించుకొనుఁడు, బాగుగఁ బట్టి చూచి నచో మీనైపుణి యింతలో నున్నది, కావున యుక్తాయుక్తవివేచనా జ్ఞానమును సంపాదించుకొనుఁడు. అప్పుడు కవులగోలలోనికిఁ గాలిడుఁడు లేదా, యేవార్తలో యేప్రకటనలో నింపికొని పత్రికలను బ్రదికించు కొనుఁడు. అవశ్యవక్తవ్య మగుటచే నీవిషయము నిందు లిఖింప వల సివచ్చినది. మేము లిఖింపకున్నను గవితావాసనగల పత్రికాధిపతులు మీపూనిక తప్పని గాఢముగా నిరసించుచునే యున్నారు. ఈవిషయ ము మీరు సుదర్శనీపత్రికవలన నెఱిఁగియే యుందురు, మేము మిన్న కుండినను మీకు మందలింపులు రానే వచ్చినవి కావున దీని నన్యథా భావింపకుఁడు—చదువరులారా? ముగించెదమని చెప్పియు మరలమరల వ్రాయుచునే యున్న మాచేదస్తమును మీ రేమనుకొందురోగదా? సత్యనిర్ధారణార్థము న్యాయాధికారు లొక్కొక్కప్పు డెంతెంత చర్చ వ్రాయుచుందురో మీ రెఱుఁగనిది కాదు. ఇదియంతయు నందుల కే ర్పడినదియే, ఇందుదాహరించిన యెవరిమీఁదఁగాని యేవిధమైన యిత రద్వేషమును మే మెఱుఁగము. అజ్ఞులను బురికొల్పి మాయశమును గళంకితముఁ జేయ యత్నించువారగలవ్రాఁతలయందలి సత్యాసత్యనిర్ణ యమునకై యింత పెంచి వ్రాయవలసి వచ్చినది. ఇఁక నీపీఠికను ము గించెదము గాని ప్రకృతమగు వేమవరాగ్రహారావధానమునుగూర్చి ప్రత్యక్షద్రష్టలగు మఱి మువ్వురు పెద్దమనుష్యులు సత్యనిర్ధారణము నకై వ్రాసి పంపిన యుత్తరమును, మ॥రా॥రా॥ గుంటుపల్లి సుబ్రహ్మ ణ్యముగారు వ్రాసి పంపిన పద్యములుమాత్రము గొన్నియు నుదా హరించి పదప ముగించెదము.

CXXXII

బ్రహ్మశ్రీ చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారి సముఖమునకు-మంద పాటినరసింహారావు, ఏకా సాంబశివరావు అనేక నమస్కారములు. తమరున్ను-తిరుపతిశాస్త్రిగారున్ను 1912 సం॥ డిశంబరునెలలో నర్స రావుపేటతాలూకా వేమవరాగ్రహారములో నొనరించిన శతావధాన మును చూచుటకు వచ్చిన సభ్యులలో మేమొకరము. ఆయవధానము నుగూర్చి తమయందు ద్వేషభావముతో మాశాఖవారుకొందరు, ప్రత్తిపాటి కామేశ్వరరావుగారున్ను, పోతరాజు లక్ష్మీనరసింహంగారు న్ను, మఱికొందరున్ను వ్రాసిన వ్యాసములు, మనోరంజని, ఆంధ్ర, కృష్ణా పత్రికలను చూచినాము అంతమాత్రముచేత దిగంతములవరకు వ్యాపించిన తమయశస్సుకు లోటు యెంతమాత్రమురానేరదు తమరు రచించిన గ్రంధములే వేనోళ్ళ తమయొక్క కీర్తిని చాటుచున్నవి. తమ తోపాటు కీర్తిప్రతిష్ఠను పొందనుంకించువారు తమవలె కష్టపడి గురు కులవాసముచేసి ఉభయభాషలయందు పాండిత్యమును నేర్వవలె. దా నికి పురాకృతపుణ్యము తోడుగావలె. గాని వెక్కిరింపులతో పొంద నుంకించుట కేవల పామరత్వముమాత్రము ప్రకటింపబడును. పైవార లువ్రాసిన వ్యాసములలో చివరవరకు నకవిషయమైనను సత్యమున్న యెడల వాటిని విమర్శించుట అవసరము. యావత్సంగతులు కల్పితము లైనప్పుడు విమర్శించుట స్వారస్యముండదు. మాశాఖలో కొందరు కేవలాభిమానమును పురస్కరించుటవలన అట్టివారిని మాలోకొందరు మందలించుచునేయున్నారు. తమరుకూడా తూష్ణీభావమును వహించ వలెనని మాప్రార్థన. చిత్తగించవలెను, ఇట్లు తమవిధేయులు,

16-7-13 } మందపాటి నరసింహారావువ్రాలు.
ఏకా సాంబశివరావువ్రాలు.

శ్రీమరకతేశ్వరస్సహాయోస్తు.

వేమవరావధాన చరిత్ర సంగ్రహము.

క॥ అలగుంటూర్ జిల్లాలో
పల నర్సారావుపేట ప్రాగ్భాగమునఁ
విలసిల్లు నగ్రహారము
కలదొం, డది వేమవరముగాఁబిలువఁబడుఁ ॥ ౧॥ ....

ఉ॥ ఏరదియుంట బావులును నెచ్చుగనుంట జలాశ్రయంబయై
ఘోరము లేని నీరమె ప్రశస్తిగనుండుననుగాని తోఁటలే
వేయుగ నేవిలేవు తమవృత్తికిముఖ్యములైన రాగి, జొ
న్నే రమణీయమై చేనుల కెంతయొ వీందొనరించునిచ్చటఁ॥ ౧౦॥ ...

శా॥ ఈపల్లెంగల బ్రాహ్మణోత్తములలో నెంతేమహాభాగులై
శ్రీపత్యాది సురాంఘ్రిపూజనపరస్థేమాభిరామమ్ములై
శ్రీపాండిత్య విశేషచింతన పరశ్రేయోభిలాషాంకులై
చూపట్టుంగద? "భాగి" వంశమది యస్తోకప్రభామాన్యమై॥ ౧౨.

ఉ॥ ఎప్పుడువచ్చు నాసుదిన, మెప్పుడు మేమట కేగువారమిం
కెప్పుడుసత్కవీశముఖవీక్షణమబ్బును? పేరుమాత్రమే
గొప్పగవింటగాని కనుఁగొన్నది లేదదిగల్గునేఁడటం
చొప్పిరిచుట్టుపట్ల జనులువ్విళులూరెడువింతకోర్కెలన్॥ ౨౫॥

తే॥ గీ॥ బుజముపైమడిసంచులు పొల్పుమీఱ
చేతఁగట్టియుఁ బాత్రంబు చెల్వునింప
వేదపారంబొ "యషయిష" పెన్గులాటొ
గలిగివచ్చెడిబాపలఁ గాంచిరపుడు॥ ౩౦॥ ....

ఉ॥ బొట్టులు లేని మోములును బోడితలల్ మఱిముందుజుట్టులున్
బట్టరుమాలలున్ సరిగపాగలు కోట్లును కేప్సుబూడ్సులున్
దిట్టముగానలంది తమిదేరినయుత్తరు మేనగాలికిన్
గొట్టుకపోవురీతిఁ గడకున్ జనుదెంచిరి కొందఱంతటన్॥౩౧॥ . . . .

చ॥ తిరుపతియొక పెళుఁడఁట? దేమునియుచ్ఛవమంట? దానికై
పరుగిడిచుండిరీరు కడుపారఁగఁ జెన్నయయింట మెక్కఁగా
ఒరెఒరె యేమిమీయాపజ, ధోరోరులసారటిబండ్లునూడు, మెం
దఱుతిరుణాలకొచ్చిరో? పదాపదమంచును చేరిరంఘ్రిజుల్॥౩౪ ...

మ॥ అనుచున్ వారలు బండిరాఁబిలిచి పౌరాసీకముంగూర్చి తో
డన కొప్రంబునకేగి యాశుకవిరాట్సాన్నిధ్యముం జేరి ర
మ్మని యాహ్వానముచేసి తిర్గి పయనంబై సంజయూనంతరున్
జనుకార్యంబదికాక యేసభకునిచ్చల్ చేరి రాముర్వరున్॥ ౪౪॥..

క॥ అంత వధానముచూర్వాఱ
కంతముగాఁ జేయ భాగటంచవికొందర్
సంతసమునఁబలుకఁగఁగవు
లంతియెబళి? యనఁగఁ గొందఱనిరిప్పగిదిన్॥ ౫౫॥ . ..

మ॥ జనమాచూడఁగఁ గొన్ని వేలకును నిచ్చల్ హెచ్చు, యత్నంబుదా
ననుకూలించునో, యొక్కటేదినమునందై పోవుసామగ్రియున్
మనలోఁగొందఱకన్ని నాళ్ళు మదికిన్ భారంబుగాఁదోఁచుఁ గా
వున సంపూర్ణశతావధానమునకున్ బోఁగూడదన్నంతటన్॥౫౬॥...

✗ చ॥ సురపతికంజగర్భ మురసూదన తాళమృదంగ నిస్వనాం
తరజనితప్రమోదపటుతాండవనృత్యవిలాసకంపితో

ద్భరితవియత్ప్రవాహరసభారధడాయిత శీఘ్రయుక్తమై
తిరుపతిశాస్త్రిగారి పటుతీవ్రపుధాటి చెలంగెనయ్యెడన్ ‖౬౧‖ ......

ఉ‖ ఆరయఁదిక్కునాది కవిహంసలు పాడుచుఁబంచమశ్రుతిన్
భారతసత్కథావళులభారతి మెప్పనుమాత్రమేకనన్
గీరతునాపె పెన్మిటినొగిన్ బరితుష్టునొనర్పఁగోరిమీ
గ్గీరతమున్ రచించితిరి కేవలమానుషమాత్రులే బుధుల్? ‖౭౦‖ ...

సీ‖ ఏయుత్సవముకైననిండజేతెంతురా? యే తేరనుందురా? యింత సేపు
ఏవివాహముకైననిండఱువత్తురా? వచ్చిననుందురా విచ్చలవిడి,
ఏసభకైననిట్లుగుదెంచెదరొకో? యే తెంచినిల్తురా? యిన్నినాళ్లు
ఏయజ్ఞమునకైననిండఱు చనుదెంత్రె చనుదెంత్రుగాక యీచంద
మగునె

తే‖గీ‖ ఇట్టులొండొరులాశ్చర్యమెసకమెసఁగఁ
దత్తదంశములకు నెడందముదమంద
నాడుకొంచునుసచ్చటమూడునాళ్లు
పండితులు పామరులుగూడనుండిరెలమి ‖౭౧‖ ......

చ‖ స్థిరమయిశుద్ధమై విఁగుల శ్రీకరమై సుమనోహరంబునై
గురుకవిరాజితంబునయి గోతలభాక్పరితః ప్రసారమై
నిరయవిభేదకంబునయి నిర్మలతాలతికాలవాలమై
పరఁగెడిసద్యశోరమకుఁబాత్రులు తిర్పతివెంకటేశ్వరుల్ ‖౭౨‖...

శా‖ అంతన్ సత్కవులెల్లఁగూడి విజయవ్యాఖ్యానపూర్వమ్ముగా
సంతోషాంబుధి నోలలాడిన ప్రజాసాహిత్యముంగూర్చిపి
ధ్యంతస్సీమలఁదామె బ్రహ్మరథమత్యాసక్తితోఁబట్టికొం
డంతౌనుత్సవమాచరించిరి కవీశానందసంధాతలై ‖౭౬‖

CXXXVI

సీ॥ బ్రహ్మరథముపట్టవలెమేము మేమంచుఁ గోరిపట్టఁగవచ్చువారితోడ
స్వస్తిచెప్పఁగ మేమెవత్తుమువత్తుమంచరిగి చెప్పెడివేదపరులతోడ
పనిపాటులటులుంచి భక్తితోహారతులియ్యనే తెంచుగేహినులతోడ
బహుజాతిపుష్పముల్ పట్టించి తెప్పించి పైఁజల్లుచున్న పావనులతోడ

తే॥ గీ॥ గానవిద్యాప్రభావనిధానములగు
సానిమిన్నలతోడఁ బ్రశస్తమైన
వాద్యములతోడ భజనతత్పరులతోడ
జరిగె బ్రహ్మరథోత్సవమరిదిగాఁగ॥ ౨౨॥

శా॥ ఔరా! బ్రహ్మరథోత్సవమ్మున ధనాఢ్యత్థుల్, తదన్యుల్మహా
చ్చైరావమ్ముగఁ గాన్కలారతులుగా సమ్మానముల్ జేసి సు
శ్రీరంజిల్లెడివేల్పులార! మము రక్షింపన్ భవత్పాద ధూ
ళీరాశిన్ శిరమందుఁదాల్తుమని వేల్వేల్ మ్రొక్కిరవ్వారికిన్॥ ౨౩॥

వీరిపద్యముల నన్నిటిని బ్రచురింపఁజాలని మమ్ము వీరు మన్నింతురు గాక.

ఇట్లు,

తిరుపతి వెంకటేశ్వరులు.

గీ॥ ఇంద్రజిత్తునితండ్రి తానింద్రలోక। జయమునకుఁబోవునప్పుడీజనవరేణ్యు
తోడఁజెలిమియొనర్చె నిందుధరుఁడితని।కస్త్రములొసంగెమహితశౌర్యాఢ్యుఁడితఁడు
మ॥ ఇతఁడిందీవరసన్నిభాంగుఁ డతివా! యీ వెంతయున్ గాంచన
ప్రతిమంబోలుదు మీఁద వారిధర శంపాజాతశృంగార సం
గతిఁబోలెం దగియుండు భోగగరిమన్ గౌతూహలంబయ్యెడిన్
క్షితినాథోత్తము వీనిఁ గాంచితివె! లక్ష్మీభామ విష్ణుంబలెన్॥ 159
మ॥ అనియీరీతిహితంబుదెల్పుచెలి వాక్యంబింతయున్ సోకద
య్యె నినాలోకన బద్ధకోశ జలజాతేంద్వంశువుంబోలి య
వ్వనజాతాయతనేత్రనెమ్మనమునన్ వైవర్ణ్యయుక్తాస్యుఁడై
జననాథుండతఁ డద్భుతంబౌనర లజ్జాయుక్తుఁడయ్యెన్ గడున్॥ 160
గీ॥ సంచరద్దీపకళ రాత్రి సౌధవీధి।నంతటంతటఁజనఁగ గాఢాంధతమస
మావరించినఁగని నృపాలాంతరంగ।ములమహాదైన్యతిమిరంబుమొనసెనపుడు॥ 161
సీ॥ ధాటీనిరాఘాటఘోటీజితవిరోధికోటిసింధునృపాలకుంజరుండు
సాహసోగ్రద్విషద్వ్యూహభేదనచండబాహువైభవుఁడంధ్రపతియితండు
పరవాహినీసముత్కరవాహినీనాధకరివాహకుండు ఘూర్జరుఁడితండు
సుకరదత్తవిరోధినికరసంచితధనః ప్రకరాధిపుఁడు మద్రరాజితండు
గీ॥ శౌర్యగాంభీర్యసద్ధైర్యధుర్యులైన। తక్కఁగలయెల్లభూవరుల్ తరుణి! వీర
యూధరాధీశవరులలో నెంచిచూచి, మంచివానిఁగనీవు వరించుమిపుడు॥ 162
క॥ అనినన్విని వినములుగాఁ, దనమనమునఁదలఁచి ప్రేమఁదనయాత్మమునన్
జనియవ్వల నొకచోటికి, జనితానవవిభవలీలసంఘటిలంగన్॥ 163
సీ॥ తియ్యనినునుదేనితియ్యనివిరిదండ గదియఁ దేఁగల్కి తుమ్మెదయనంగ
కమ్మనివాసనల్ గ్రమ్ముదమ్మికొలంకు నండకుఁబోవు రాయంచయనఁగ
చల్లనిహిమవారిఁజల్లునీరమ్ము చెంతకుఁజేరు కస్తూరిమెకమనంగ
చక్కనియెలమావిచక్కికి నేర్పుమైఁ గులుకుచుఁజనెడి రాచిలుకయనఁగ
గీ॥ నత్తలోదరిరఘుసూనునంతికమున, కనుపమవిలాసగరిమతో నరుగునపుడు
నల సునందమహానందమలరఁ బల్కె, నిలువు మెలనాగ! నీకోర్కె వెలసెననుచు॥ 164
చ॥ కువలయనేత్ర! వీనిఁ గనుఁగొంటివె! నీవువరింతువో వరిం
చవో! యనియెన్నుచుం గుడిభుజంబదరన్ శుభసూచనాప్రద

ప్రవణమెసంగ నిన్నిపుడు పల్కుటఁ జూడఁదొడంగె నారయీ
యవిరళదివ్యతేజుఁడు మహాద్భుతవిక్రమశాలి యెంతయున్॥ 165

సీ॥ కంతుఁడో యామినీకాంతుఁడో యీరాజు సౌందర్యసత్కీర్తిసంపదలను
నలుఁడొకో యల దవానలుఁడొకో యీవిభుఁ డశ్వశిక్షామహౌజోధికతల
ఇంద్రుఁడో కాక యుపేంద్రుఁడో యీధీరుఁ డసమానభోగ జనావనముల
ఈశుఁడో లేక వాణీశుఁడో యీనృపుఁ డతిశౌర్యవివిధ విద్యాభిరతుల

గీ॥ నతలసుతల రసాతలాద్యఖిలలోక, పతులకైనను బళిరె యీక్షితివరేణ్యు
విన్నఁ గన్నను గ్రొన్నన విల్లువాని, పువ్వుదూపుల వేడిమిఁ బొరలవలదె 166

క॥ అని యిక్ష్వాకుకులంబున, నెనరెఁ గకుత్స్థుఁడన నుప్పనో యీరమణుం
డనుకొందునా నృపాలుని, ఘనతరశౌర్యంబుఁ దెల్పఁగా వశమగునే 167

గీ॥ అకకుత్స్థ నృపాలుఁడత్యద్భుతముగ, దేవహితకార్యవృత్తి దైతేయమర్ద
న ప్రవీణతఁ జెంది యయ్యింద్రుకృపను, నతని సింహాసనార్థంబునందు దనరె 168

చ॥ అతనికులంబునం జననమందె దిలీపనృపాలుఁ డెంతయున్
గ్రతువులొనర్చె నానృపుఁడు గన్న కుమారవరేణ్యుఁ డారఘు
క్షితిపతి సర్వదిగ్విజయశీలతఁ జెందెఁ బ్రసిద్ధి, విశ్వజి
త్క్రతువొనరించె నద్భుతముగా ధరణీసురకోటి రంజిలన్ 179

చ॥ హరుఁడు కుమారు, శౌరి జలజాస్త్రు బలారి జయంతుఁ గన్నవై
ఖరి రఘు వియ్యజుం గనియెఁ గామిని! రూపవయోగుణంబులన్
సరియగు టీనృపాలునకు స్వప్నమునన్ మును నీవుగన్న సుం
దరతరమూర్తి వీఁడ నినఁదద్దయు నద్భుతమంది వేడుకన్ 170

మ॥ అనువొందన్ హృదయాబ్జ సంభృత మహాహర్షంబు రోమాంచభృ
త్తనువల్లీవిభవంబు గన్పడఁగ నత్తన్వంగి లజ్జానతా
ననయైనన్ బరిహాసరీతిఁ దగఁ గాంతా! పోదమే! యన్యునిన్
గనఁగా నంచు సునంద పల్కవిని యక్కంజాక్షికోపంబునన్ 171

వ॥ నిజాభిలాషంబు తేటపడు తెఱంగున సునందం జూచి కుతూహలంబున 172

సీ॥ పాలపుజంకెనవాఁడి చూపుబెళ్కులతోడఁ గర్ణోత్పలద్యుతుల్ కలుషలీన
నెఱిగొప్పవిరిదండ మెఱుఁగుపున్నాగంపు ముత్తెలకుచ్చుతో ముచ్చటాడ
రంజిల్లు నపరంజి క్రొంజాయకమ్మడాల్ తళుకుఁజెక్కులమీఁదఁ దాండవింప
గమకమౌ సిబ్బెంపు గబ్బిచందోయిపై ముత్తెలపేరులు ముద్దుగుల్క

గీ॥ కాంచనాంచిత కంకణాంగదకటీర, కాంచికా ఘంటికాఘణంఘణనినాద
మలరఁ బల్లకిడిగ్గి రా యంచకరణి, నజానిఁగదియంగవచ్చె నయ్యబలయఁబోణి 173
గీ॥ సరససాంబ్రాణిధూప వాసనలు నిగుడ, భూరివాద్యారవంబులు భోరుకలఁగ
నద్భుతమొనర్చె రాజకన్యాలలామ, వనితలియఁగడ బిరుదుపావడలువేయ 174
చ॥ చిఱునగ వంకురింప సరసీరుహలోచన మందమంద సుం
దర చరణారవిందగతి దట్టపుకెంజిగియంగ దట్టపున్
హరువుకడానిమించు సరిగంచుల చీరె చెఱంగుకుచ్చెలం
బెరయఁగ మంచిపొందళుకు మెట్టెలమట్టెలు ఘల్లుఘల్లనన్ 175
ఉ॥ అందపుటందెజోడు మొరయంగ రయంబున బ్రోలనిల్చి పైఁ
జందనసౌరభంబులు కచప్రచయప్రసవాళి వాసనల్
గ్రందుకొనంగ నయ్యజాని కంఠమునందు సునందచేతఁ బెం
పొందు మధూకమాలిక శుభోన్నతి రంజిలఁజేసె వేడుకన్ 176
ఉ॥ పుత్తడిబొమ్మయొంచు జిగిపూవులదండ విలాసవైభవా
యత్తత కేళినీసతి సుమాయుధుకంఠమునందు శోభనా
ద్యుత్తమలీలవైచిన ద్యుతుల్ ప్రకటించు సుపాణితేట క్రొ
మ్మొత్తియపుం సరంబనఁగ ముద్దులుగుల్కె నృపాలు కంధరన్ 177
క॥ ఆ సూనదామసంగతి, రాసుతుఁ డయ్యెందుమతి విరాజద్బాహు
మై సోకినట్లయగుచు మ,హాసంతోషాబ్ధి నోలలాడుచుచుండెన్ 178
గీ॥ చంద్రుఁజెందిన రోహిణి చందమునను, వనధిఁగదిసిన జాహ్నవి వైభవమున
నజానివరియించి యీయింతియలరెననుచు, నఖిలజనులునుతించిరయ్యవసరమున 179
శా॥ ఆరాజన్యునిఁజూచి యన్యనృపు లాత్మావాసముల్ చేరి రా
నారీలాభములేమి స్వప్రబల సౌందర్యప్రభావాది వి
స్తారప్రౌఢిమనిష్ఫలంబనుచుఁ బ్రాతర్గ్రాహమందద్యుతిన్
దోరంబౌ మదికిన్కతో నజానియందున్ మత్సరగ్రస్తులై 180
వ॥ అయ్యవసరంబున 181
చ॥ దొరయఁగ శీఘ్రమే యిదె వధూవరులెంతయు నేఁటికేల్ పర
స్పరమును ముత్తియంపుఁదలఁ బ్రాలిటుచల్లెదరంచుఁ దెల్పె నా
సరగఁ బురందరాది దివిజప్రకరంబు ప్రసూనవర్షముల్
గురిసెఁ దదీయవాసన చిగుర్కొనెనంతదిగంతరంబులన్ 182

సీ॥ ఉపరిభాగనిరంతరోజ్జ్వలచ్ఛత్ర ప్రభానూత్న డిండీర పంక్తి వెలయ
హయహేషోద్గమామ్రేడితావనీసురవేద రవబంధురతరంగ రవ మెసంగ
రాజద్గతివిచిత్ర రంగత్తురంగమ పటలికాకల్లోల పాళి మెఱయ
నుజ్జ్వల శ్రీసమాయుక్త శృంగారభాస్వత్పురుషోత్తమవిలాస సరణి యొలయ
గీ॥ నిఖిలసైన్యపయః పయోనిధి చెలంగఁ, బొంగ బాంధవసందోహ భూరివినుతి
సహితశుభలీల దవర రాజన్యసైన్య, జన్యజయభేరికా ఘనస్వనము లలర 183
ఉ॥ ప్రేమఁ బురప్రవేశ మొనరించె సహోదరి తాను వేడ్కనెం
తే ముదమొప్ప భోజుఁడు మదేభము నెక్కి యజుండు దేవసే
నామహిళన్ వరించు శిఖినందను లీలఁ జెలంగి రా శుభ
శ్రీ మెఱయన్ గరంబును బురీసతు లెంతయు సేసఁ జల్లఁగన్ 184
వ॥ తదనంతరకథావిధానం బెట్టిదనిన 185
క॥ శారదనీరదనారద, పారదహరహారహీర పాటీరసుధా
శ్రీరమ్యకీర్తిలీలా, ఘోరాహితమదవిఘాల గురుబలశీలా 186
మా॥ సారసరాగవిద్రుమర సాలకిసాలకుసుంబదాడిమీ
వారిజబంధుమేరుఫణి వైరిజపావలబంధుజీవ నీ
హారుణనీరజాంబుజభవాబ్ధిసుతా నవకర్ణికార క
ల్హారతటిల్లతాకనక హారిమహోరుచిపూర్ణదిక్తటా 187

కవిరాజవిరాజితము.

సురతరుధేనుమణీ కలశాంబుధి సోమనవాంబుధ రార్యమభూ
హరశిబిరాడ్బలిదైత్యదధీచవిహాసివితీర్ణనితాంతమతీ
సరససుధామధురోక్తి విజృంభిత సత్కవిరాట్కృతసాధుకృతీ
స్థిరభాగ్యపరాక్రమభోగవతీ శితదైవతరాడ్విహృతీ 18[illegible]

గద్య.

ఇతి శ్రీమదఖండసచ్చిదానందకాశీపతిసద్గురుస్వామిచరణారవిందసేవాసమాగతస్వస్వ
రూపజ్ఞానరాజయోగసామ్రాజ్యలక్ష్మీధురంధర జ్ఞానప్రసూనాంబికాకాళహస్తీశ్వ
రకరుణాకటాక్షవీక్షణాసంప్రాప్తసారసాహితీబంధుర బంధురంజనచరి
త్రపాక నాటికుల పవిత్ర ధూర్జటిపౌత్ర కాళయామాత్యలక్ష్మామాం
బ కుమారకుమారధూర్జటి ప్రణీతంబైన యిందుమతీపరిణయం
బను మహాప్రబంధంబునందుఁ బంచమాశ్వాసము.

ఇందుమతీ పరిణయము

షష్ఠాశ్వాసము.

క॥ శ్రీలక్ష్మీరమణకృపాలాలిత, వీక్షావిలాసలబ్ధాభ్యుదయా
శ్రీశీలాన్వితసద్గుణ, శీలా! శ్రీ వేంకట నారసింహాఖ్యనృపాలా॥ 1

గీ॥ అవధరింపుము శౌనకాద్యఖిలమునుల! కనుపమస్వాంతుఁడగు సూతుఁడనియె నిట్లు
నిజసహోదరిఁదోడ్కొని యజునితోడఁ, బురముసొత్తెంచె భోజభూవరుఁడు వేడ్క। 2

ఉ॥ శ్రీయుతలీల రత్నమయచిత్రవినూతనతోరణాళి యిం
ద్రాయుధరీతిఁ దెల్పఁగ మహామహిమం జనుదెంచు నయ్యజుం
దోయజనేత్ర లెంతయును దోరపువేడుక సౌధరాజివా
తాయనసీమలన్నిలిచి యందఱుఁ గన్గొని రద్భుతంబుగన్॥ 3

చ॥ విమలమణీగణోజ్జ్వల నవీనవిచిత్రగవాక్షసీమలన్
రమణులముద్దుమోములు విరాజిలెఁ దన్మధుగంధలబ్ధ సం
భ్రమవిచరన్మరాళి నికరంబులనంగఁ గనీనికాతతుల్
మెఱయఁగ శిల్ప లబ్జములు మేడలజాడల మంచిరోయనన్॥ 4

సీ॥ చుట్టిచుట్టనిపూలసొగసుకొప్పొక చేతఁ బట్టిసౌధంబెక్కఁబడఁతియొకతె
యొకకంటఁ బెట్టిపెట్టక యంజనశలాక చేఁబూని మేడపైఁ జేరనొకతె
వడిఁబోవుచోఁ బోకముడిజాఱ నిలక శీఘ్రముగఁ గవాక్షంబుఁ గదిసె నొకతె॥
ప్రకటపాదములఁ లత్తుకఁ బూయుచో సౌధ మార్గమ్మునంటఁగ నేగె మగువయొకతె
గీ॥ గళితరశనాగుణంబొక తెలఁదిమిన్న, యధికరయమున బొటుద్రేల వలపరించి
సాంద్రవాతాయనోన్నత స్థలినినిలిచె, నన్యకార్యములఁ జాలించి యజునిఁజూడ॥ 5

చ॥ జలకములాడియాడి యొక చందనగంధి ససంభ్రమంబుగాఁ,
జెలువయొసంగుక్రొం జెలువచీర రయంబునఁ గట్టుకట్టి దా
నలఘుజనంబుతోడ నెరులార్చుచు మేడనుఁ జేరిచూచెఁ గో
సలవిభునందనుం జెలిమి చానలుదీవరకత్తె లౌననన్ 6

ఉ॥ ఆ రఘునూనుఁ గన్గొను పురాంబురుహాక్షుల వీక్షణావళుల్
తోరములై దివిం దనరెఁ దొల్తనె పౌరజనాళి పటు శృం
గారమెలర్ప దట్టముగఁ గట్టిన తావులఁ జల్లు పూలమేల్
తోరణముల్ గనుంగొని మధువ్రజపంక్తులు చేరెనోయనన్॥ 7

సీ॥ అల నలకూబరుండనవచ్చునమ్మహో, రంభోరుసంగతప్రౌఢిగనుట
అల మన్మథుఁడె యీతఁడనియెన్నవచ్చుఁగా యసమబాణఖ్యాతినతిశయిలుట
నల చంద్రుఁడే యితండనిపల్కవచ్చుఁగా, రాజసమాఖ్యా విరాజియగుట
నల వసంతుఁడె యీతఁడని మెచ్చవచ్చుఁగా, సుమనోనురంజన స్ఫురణగనుట
గీ॥ ననుచునత్యద్భుతమెలర్పనప్పురీ పు, రంధ్రులెంతయు మదిలోనరఘుతనూజు
నభినుతింపుచు ఘనతరాహ్లాదమెసఁగ, నౌర యీయిందుమతిభాగ్యమనిరిమతియు॥ 8
గీ॥ అజసమాలోకనాగృహీతాన్యవిషయ, తారకాదిస్థిరత వేడ్కఁదనరుజనుల
కజసమాలోకనాగృహీతాన్యవిషయ, తారకాతిస్థిరత వేడ్కదనరు టరుదె॥ 9
మ॥ హరికిన్ సాగరకన్య శంకరునకయ్యార్యామహాదేవి తో
యరుహాసీనునకున్ సరస్వతియునై నట్లందమైయున్నదీ
ధరణీనాథకుమారరత్నమున కీతన్వంగి సాజంబు లీ
వరలావణ్యవయోవిలాసగరిమల్ వర్ణింపఁగానెంతయున్॥ 10
మ॥ అనియీచందమునం బురంధ్రులనఁగా హర్షంబెలర్పంగ న
య్యినవంశోత్తముఁ డిప్పురీవిభవమున్ వీక్షింపుచున్ బ్రధ్నభా
శ్మ నవీనాగ్రవితర్దికా చకచకన్మాణిక్యసుస్తంభ కాం
చ నశుద్ధాంత బహిస్థలిందనరె భాస్వత్కోటి భాస్వద్ద్యుతిన్॥ 11
వ॥ అనంతరంబు॥ 12
క॥ వారణముడిగ్గి తనపరి, వార శుభృత్ప్రముఖ భృత్యవరు లటనిల్వన్
చారణహితానుకార్యా, చారుండగునృపకుమార చంద్రుండంతన్॥ 13
సీ॥ కోటీరనవరత్న కోటీరమాస్ఫూర్తి మేలిచెందోవలకు మెఱుఁగుగాఁగ
కర్ణాభరణనూత్న కీర్ణహేమద్యుతుల్ తళుక్కుఁగోడలకుఁ జిత్తరువుగాఁగ
కరకంకణాదిక వరకమ్రతరఘృణుల్ ద్వారాళి కపరంజితలుకుగాఁగ
తరుణాంఘ్రియుగభాస్వ దరుణాంశుతతి పురీ, ధరణి కంబుజరాగ సరణిగాఁగ
గీ॥ రాజసమెలర్పఁ గక్ష్యాంతరములుదాఁటి, నారు లెడనెడనీరాజనములొసంగ 14
మంగళాచరణాధిక మహిమఁజెందు, భోజగృహముప్రవేశించెరాజవిభుఁడు॥
మ॥ జలజాతేక్షణుసుత్సవంబున మహోత్సాహంబునన్ మించు న
జ్జలధింబోలెఁ దదీయబాంధవమునన్ సంతోషితస్వాంతుఁడై
యలభోజుండు రఘుక్షితీశసుతుఁ గల్యాణస్ఫురత్పీఠికన్
వలనొప్పన్ వసియింపఁజేసె దివిషద్వాద్యధ్వనుల్ హెచ్చఁగన్॥ 15

చ॥ అకులితవైభవాంచిత శుభాన్వితలీల చెలంగఁగా రఘు
క్షితిపకుమారశేఖరుని శీఘ్రము పెండ్లికుమారుఁ జేయఁగా
నతివలుకొందఱయ్యెడ సహస్రగతిన్ బ్రతిలేనిజాళువా
ప్రతిమలపోల్కి శోభనపుఁ బాటల మాటికి నింపెసంగఁగాన్ 16

మ॥ అసదుంగొనుజలింప గుబ్బలపయిన్ హారాళిగుల్కంగ నె
న్నొసటన్ ముంగురులాడఁగన్ మృగమదకాంతుల్ చెక్కులంగూడ హ
స్తసరోజద్వయకంకణక్వణన మెచ్చన్ వేణి నర్తించ నే
ర్పెసఁగన్ నూనియ యుంచె నొక్కచెలి యయ్యిక్ష్వాకురాణ్మౌళికిన్॥ 17

క॥ కుంకుమము హారిద్రానవ, సంకుమదము నజనృపాలచంద్రున కొకయే
ణాంకముఖి నల్గుఁబెట్టెన్, కంకణగణరవము చెలఁగఁగా వేడుకతోన్॥ 18

ఉ॥ చానయొకర్తు తేటనును చందనపుం దెలినీటఁ బాటిగా
మేను శిరంబుఁ బ్రామి జిగి మించినక్రొత్త మెఱుంగుతంబిగల్
పూరి కడానికొప్పెరల ముంచి యొసంగఁగ నాజలంబులన్
స్నానమొనర్చె నయ్యజాఁడు సంభ్రమలీల చెలంగ నయ్యెడన్॥ 19

చ॥ ఒకయెలనాగ మేనుదడి యొత్తుచుఁ జల్వ యొసంగ వింతగా
సీకరొ యొనరించె నొండొకతె చెల్వలరన్ విరిదండ వేసె నం
తిక నొకయింతి నెన్నుదుటఁ దీర్చెఁ గస్తురితీరు నామమున్
సకియయొకర్తు గట్టె జిగిసన్నరుమాల్ రఘుసూతికయ్యెడన్॥ 20

గీ॥ హారకేయూరరత్నమయాంగుళీయ, కాదిభూషణములు దాల్చి యలరె నతఁడు
తారకాయుక్తసంపూర్ణకైరవాప్త, పగిది జనదృక్చకోర సంభావ్యలీల॥ 21

....

శా॥ శ్రీకల్యాణవిలాసచిహ్నములు రంజిల్లన్ నృపాలాత్మజున్
శ్రీకల్యాణపుఁబీఠినుంచి తలయంటెన్ జానయొక్కర్తు గౌ
రీకల్యాణపుఁజందమున్నెనయఁగాఁ బ్రేమంబు మీఱన్ రమా
సాకల్యస్థితివైభవంబునొరయన్ జాంపేయతైలంబునన్॥ 22

సీ॥ అటకళికి సుగంధపటకలి యిడి లెస్స కుటిలాలకకు వేఁగురులఁ బ్రామి
విలసితసౌగంధ సలిలముల్ గొని వేడ్క జలజగంధియొకర్తు జలకమార్చి

చెలువమెచ్చఁగ నిందుచలువమనుణుంగు మేల్ | వలువయా చెలికొక్క చెలువరాలు
కీలుగంటుఘటించి వాలుగంటికొకర్తు పూలదండలు సిగఁబొసఁగఁజుట్టె
గీ॥ సరసముగ రీతి రొకసలి సరసిజాక్షి, కమితసౌరభ్యమాణిధూపంబులలరించె
తళతళలు మించు నిల్వుటద్దంబు నిల్పె, వనితయొక్కర్తు వైదర్భికనుపుమీఱ॥ 23
గీ॥ దర్పణాలోకనప్రవృద్ధిదపతఁ దరుణి, తేటమొగమునఁ గస్తూరిదిద్దెనపుడు
చుక్కగాఁ దమ్మిపూచెంతఁజొక్కియున్న, లేఁతతుమ్మెదవింతపోలిక చెలంగ॥ 24
క॥ కనకసుమహాట నాసిక, యనుపొందమరందబిందువనఁ జెలువొందెన్
వనుముక్కువత్తుతంగుము, వనజాయతనేత్రకపుడు వైభవలీలన్॥ 25
చ॥ వరనవరత్నకీలిత సువర్ణమయాభరణాళిఁ దాల్చి యా
సరసిజగంధి మొప్పె మిలుసున్నవపల్లవపుష్పవైభవ
స్ఫురితసురద్రుమాలికలశోభధరించి త్రిలోకరాజ్యల
క్ష్మి రహించి గాంచిమించు సరసీరుహబాణుని భామవడిన్॥ 26
వ॥ అనంతరంబు॥ 27
సీ॥ వితతపట్టాంబరావేష్టితస్తంభాళి కమనీయకదళికాకాండయుతము
యుగపదాలంక్రియాద్యోతమానవితాన వలమానకల్హారవనరుహంబు
చందనాగరుధూపసౌరభాన్వితిఘుమం ఘుమితమాల్యావళీసమధికంబు
చూతపల్లవనీరజాతరాగస్ఫూర్త, గారుత్మతవినూత్నతోరణంబు
గీ॥ శాలితండులతైలాజ్యశర్కరాది, సర్వవస్తుప్రశస్తంబు సకలభూమి
శేంద్రవేదవినాదావిహృద్యవాద్య, మంజులంబయ్యెఁ గల్యాణమందిరంబు॥ 28
శా॥ ఈరేయిన్ శుభలగ్నమొప్పనని మేలింపొంద మహాహార్తికల్
శ్రీరంజిల్లఁగఁ దెల్ప నయ్యెడ మణిశ్రేణీస్ఫురణిస్ఫూర్తిచేఁ
దోరంబైనవివాహమందిరమునందుం బాలికల్ చాల శృం
గారంబుల్ ఘటియించనెంచి జనదృగ్జాలోత్సుకత్వంబుగన్॥ 29
ఉ॥ కట్టిరి మేలుకట్టులు జగన్నుతలీల చెలంగ వింతగాఁ
జుట్టిరి మేల్మికంబములసొంపువహింపఁగఁ జిత్రచేలముల్
దట్టముగాఁగఁ గప్పురపుఁదక్కుగు పాణి మెఱుంగుముగ్గులన్
బెట్టిరి తిన్నియల్ మిగులఁ బేర్కొనరాని హొఱంగుశేర్పడన్॥ 30

గీ॥ అపుడుషులదేవతాప్రార్థనార్థమరుగు, సతులువైవాహికక్రియల్ సరగఁజేసి
పాటలాధరలెంతయుఁ బాటలలర, నెలమి నెనలేని వేడుక నెనసిరంత॥ 31
గీ॥ సమయవిటుఁ డపరాంగనాసక్తిఁ జేసి, తత్ప్రియంబుగ దివ్యరత్నంబు దెచ్చి
కానుకయొసంగెననఁగను గానుపించె, నప్పుడస్తాద్రిచెంత సహస్రకరుఁడు॥ 32
ఉ॥ వారుణియన్ వధూటి చెలువం బలరం గచపాళిఁదాల్చు క
ల్హారచయంబనంగ, సమయార్చకుఁ డస్తగిరీశవరాళి నెం
తే రహిఁ బూజసేయుటకుఁ దెచ్చిన దివ్యపుఁబుష్పరాజినా
సారసబాంధవుండరుగ సాఁగెనునయ్యెడసాంధ్యరాగముల్॥ 33
క॥ తనకార్యరూపజగముల, ఘనతన్ గనఁబడు సమష్టికారణమునఁగా
వనజోద్భవభాండభాండం, బున నినుఁడు వెలింగె సర్వమునుదానగుచున్॥ 34
సీ॥ ఉల్లలద్వార్ధి నీకల్లోలహేలావికస్వరకైరవోత్కరమనంగ
సురవర్త్మకాసారవరతీర సంచరత్కమనీయహంస సంఘంబనంగ
ఖచరాంగనా కుచాగ్రపరిష్కృతసుహారవితత ముక్తాఫల ప్రతతియనఁగ
సకలదైవత మునీశ్వరసపర్యాద్భుతప్రకటకల్పక సుమప్రకరమనఁగ
గీ॥ తద్వివాహమహోత్సవ దర్శనాగ, తాంబరస్థిత సురవిమానాభిరామ
చకచకద్యుతి రత్న సంచయమనంగఁ, గనుఁగొన వెలింగెఁ దారకాకాండ మపుడు
శా॥ ఆ రాజన్యుని పెండ్లి గన్గొనుటకై హర్షంబుతో వచ్చెనో
తా రాజౌటననంగఁ జంద్రుఁ డలరెన్ ధాత్రీసురాశీర్వచ
శ్శ్రీరంజిల్ల సమస్తబంధుజనముల్ చిత్తంబు సంతోషముల్
మీఱన్ బెండ్లికుమారుఁడయ్యె వివిధామేయప్రభావోన్నతిన్ 36
గీ॥ వచ్చి మెచ్చుదలిర్ప జాళ్వామెఱుంగు, పచ్చరా పెండ్లిపీఁటపైఁ బ్రౌఢి వెలయఁ
గూరుచుండె రఘుప్రభుకూర్మిసుతుఁడు, పరిణయమహోత్సవాయతపటిమ చెలఁగ 37
సీ॥ దశదిశాపటల వాద్యధ్వనుల్ కడుమించె సంగీతమేళంబు సందడించె
నతివలకపురంపుహారతుల్ రాణించె, దివ్వటీల్ మిక్కిలిఁ దేజరిల్లె
పటుతరానీకంబు బ్రహ్మాండముననిండెఁ బరిపరిదీవనల్ పరఢవిల్లె
విప్రాంగనాగాన వినుతరీతి చెలంగె నిగమవాక్యరవంబు నింగిఁబొంగె
గీ॥ కలితఘనసారవీటికా గంధసార, గంధబంధుర మందార క్రమవిమల
నిరుపమామోదసంతతి నీతవితత, కలితసద్వాసనల్ దిశల్ గ్రమ్ముకొనియె 38

మ॥ తత వేదస్వనముల్ సెలంగ సుముహూర్తం బిప్పుడంచున్ బురో
హితులానందముఁ జెంద సత్ప్రవరులఁకల్ పేరంగ తెర్ దోడి తే
మతిఁగోర్కుల్ ఫలియించె నిందుమతి శుంభన్మందయానాతిభా
సితయై వేద్కు విహావేదికను వచ్చెన్ ముచ్చటల్ హెచ్చఁగన్ 39

సీ॥ చరణాబ్జయుగళి లాక్షారక్తిమము గృహాంతరములఁ జెంగావి పరచి గాఁగ
కమనీయపదనఖాగ్రద్యుతుల్ నికటోర్వి, నిగ్గైనముత్తెపు ముగ్గు గాఁగ
ముఖచంద్రబింబ సంపూర్ణకళల్ సమీపోజ్జ్వలద్దర్పణ స్ఫూర్తి గాఁగ
కచభారభూషణ కలితేంద్రనీలముల్ ఘనవితానవినీల కాంతి గాఁగ
గీ॥ కోమలతనుస్ఫురన్మణి హేమభూష, ణాంచితప్రభ లఖిలదిగంతరములఁ
బారుతరలీల వెలయ రాజసుత వేడు, కలరి పెండిలితిన్నె యనిలిచెనపుడు॥ 40

క॥ లలితవధూవరఫాల, స్థలులన్ బాసికములపుడు సౌందర్యవయో
బ్ధులకును గల్పలతా మం, జులమంజరులనఁగ వింతసొబగు నటించెన్॥ 41

క॥ సుముహూర్తసావధాన, క్రమవాద్యప్రోథితోధతాడివిజనరుల్
సుమనోనుభూతిఁ బలికెడి, విమలంపున్ వేదరవము వెలసెన్ బేర్మిన్॥ 42

గీ॥ అచట భూవరహృదయ ప్రహర్షకలన, శరధియుప్పొంగ మించిన తెరయనంగఁ
దెరయమర్చిరి తియ్యవాతెఱలు చలువ, మేల్మిబంగారుదుప్పటివాసిమిగుల॥ 43

గీ॥ అపుడు సంకల్పితోత్సవనాధినాధ, హితపురోహితుఁ డతిశుభోన్నతి చెలంగ
నవ్యధూవర మణికంకణాంకపాణి, కోర్కెలీడేరనంచును గుతుకమొందె॥ 44

క॥ వరకంకణరమ్యవధూ, వరకరలావణ్యగరిమప్రాపునవికచాం
బురుహంబులనందగునట్లు, యురయఁగఁగంకణపుఁజిన్నెలందుటయరుదే॥ 45

క॥ మధువిధుమదనోపమునకు, మధురంబగుద్రవ్యమిడియుమానితగుణుఁడై
మధురతరలీల భోజుఁడు, మధుపర్కంబొసఁగె నృపకుమారున కెలమిన్॥ 46

గీ॥ సకలమణిభూషణాంబర ప్రకరమొసఁగి, గంధమాల్యాద్యలంకారగరిమ నెసఁగి
యంత నిందుమతికొసఁగె హర్షమునను, జలకరగుడేమును రాజశేఖరుండు॥ 47

గీ॥ తనవధూమణియొసఁగు కొండనపుగింజ, పరిమళోదకమునఁ బదాబ్జములగడిగి,
తనసహోదరి నజునకుఁ ధారబోసె, భోజనృపవరుఁ డంధవాంబురుహవేణి॥ 48

క॥ సరగఁ దెరవంపు వేడుక, దొరయంగఁ బరస్పరేక్షితు ల్గనుఁగొనిన
య్యురవరుచూపులు లజ్జాపరతన్ మది ముదముగదురబలువిడనిగుడెన్ 49

చ॥ చెలువుని చూపుల్లో తగ పుఁశెల్వ్వవహించి లతాంగిచూపులా
కలువలఁదీవి దెల్పి తమకంబువనిర్వ్యరపైనిజాస్త్రముల్
కలకలనవ్వి కంతుశరకాండములందు నిగుడ్చె సూనశర్
మిలమిల ప్రస్వరాంగములుమించులచంచలతన్ హసింపుచున్॥ 51

మ॥ కలకంఠీమణికంఠసీమ నజాఁ తంత్రాతంబుతో జాళువా
తళుకున్నిద్దపుతాళిగట్టె విలసత్స్వర్ణలావణ్యము
త్కలశాంభోధిసమోదయాతుణ సుధా-దామోరుబింబంబనన్
దలిరుంబోఁణికివందుమంగళప్రసూత్రం బిమ్ముఁజెందెన్ రహిన్ 52

ఉ॥ ఎందును నిన్నె నామది వహించి సుమాంజలియొ త్రిభింజుమీ
యందపుఁ బ్రాణనాథ! యని-నట్లన శాలతమూన వక్త్రపూ
ర్ణేందుకళల్ చెలంగఁగ రహిన్ వరమాళిసుపాణియు త్రియుం
పుం దలఁబ్రాలునించెఁ గరభూషణఘోషణముల్ చెలంగఁగన్ 53

మ॥ తరు లెంతేనరనిక్కఁగుచ్ఛల పదద్వంద్వంబుపై జిందుఁద్రో
క్కరణన్నూపురహస్తకంకణఝుంతాకరంబు సొంపొప్ప సం
స్థిరకంఠస్ఫుటరత్నభూషణకళాంధీభూతచైతన్య య
గ్గిరివక్షోజ నిజేశుమౌళిఁదలఁబ్రాల్ గేలింజెఁబెన్మక్కువన్ 54

మ॥ తళుకుం జెక్కులపై మణీగణ కనత్తాటంకముల్ వ్రేల్మి చిం
దులు గాసిబ్బెపుగబ్బిగుబ్బలపయిన్ దోరంపుహారచ్ఛటల్
కళలంగుల్కుచునుండఁ బళ్ళెరపుముక్తారత్నముల్ సారెకున్
జెలువుం దొంతరయూ సంభ్రమంబెసఁగ రాజీవాక్షి పైపైని దెన్ 55

చ॥ పసిఁడిఁజెలంగుపళ్ళెములఁ బచ్చనిముత్తెతలన్ వధూవర
ప్రసరకరప్రసంగతిఁ బ్రవాళములై కచమేచకప్రభా
విస్ఫురశీల నీలములవింతవహించి స్మితాభచే సిత
ప్రసవములట్లు తొంతరయునుభాసిలె నందు వివాహవేళలన్ 56

వ॥ అనుపమోత్సవంబున.

క॥ ‟ప్రేమానుబంధమిరువుర, కేమాత్రముకొదవలేదుఁడీ”యనివట్లా
భూమీసురులవ్వరునక్షవామాక్షికిఁ గొంగుముడులువైచిరి వేడ్కన్ 58

క॥ లలితవివాహాగ్నిన్ సొంపలరన్ నవవామశేఖయూరసవెలయన్
వెలఁదికి ముహూర్తజాకణోత్సలతఁ దనర్చెన్ గపోలఫలకవ్యాప్తిన్ 59

గీ॥ తగ వివాహసాక్షియగు కృశానుండునుఁ, వర్ణనీయ వేద వాక్యసరణి
రఘుతనూజుఁ జేయు లాజాతికాహుతుల్, హర్షమలర హోమ మాచరించె 60

గీ॥ పద్మినీపద్మసంస్పర్శ భాసమాన, తరణికరణిఁ బ్రసూన లతాంతహస్త
శాఖలను బ్రతిపల్లవ సహిత నవర, సాలగతినొప్పె నప్పుడ జ్జనవిభుండు 60

గీ॥ క్రమకృతాగ్ని ప్రదక్షిణ కలనఁ జాల, నలరి కల్యాణపీఠిపై నధివసించి
యవ్వధూవరులపుడు న-వాంబుదంబు, చెంత మెల్మించుపోలె భాసిలిరి చూడ 61

గీ॥ ప్రబలతరకింకిణీరత్న బద్ధధరణి, వరుస మెలఁగుటకై యుల్వడఁగఁ జేయుఁ
లీలఁ గలకంఠిపదము కెం గేలఁ బట్టి, సప్తపదములు వెట్టించె జనవరుండు 62

గీ॥ నీదు పరమపతివ్రతా నియతి కెదిరి, కొంచెపడెఁ దారకలలోనఁ గాంచు మనెడి
కరణి నిజపత్నితోన భూవరసుతుండు, తగ నొనర్చె నరుంధతీ దర్శనంబు 63

గీ॥ అల యుషోదయ వైభవం బలరెనంత, నిల వినోదయ వైభవం బెనసెనంత
సకలజగములు నప్పెండ్లి సంభ్రమమున, నద్భుతానందవార్ధిఁ దేలాడి రెలమి 64

ఉ॥ సన్నుతదివ్యతేజులు ప్రసన్నమతుల్ ధరణీసురేంద్రు ల
త్యున్నతలీల నంతట శుభోదయకృన్నిగమాంతవాక్య సం
పన్నత మిక్కిలిం జెవుల పండువుగాఁ గ్రమయుక్తరీతిఁ బ్రా
కెన్నయొనర్చి రింపలరఁ గేవలవైభవలీల రంజిలన్ 65

గీ॥ అటుల దినచతుష్టయం బైనయంత నా, గవలియును నొనర్చె క్ష్మావరుండు
వివిధబంధునికర విద్వజ్జనులకును, గాంచనాంబరాదికము లొసంగె 66

క॥ నేత్రోత్సవమయ్యె మదిన్, నేత్రోత్సవమయ్యె ననుచు నిఖిలజనములున్
స్తోత్రములొనర్ప ధరణికళ, త్రుఁడు నాగవలిఁ జేసె లక్షణములరన్ 67

గీ॥ అరయ నెత్తమ్మి గద్దియ నధివసించు, భారతీబ్రహ్మలనఁగ దంపతులు రత్న
ఫలకముననుండి పౌరదంపతుల కెల్ల, నొనరఁ దాంబూలములొసంగి రుచితలీల 68

గీ॥ తతపురోహిత రాజబాంధవపురంధ్రి, కరశిరోన్యస్తశోభనాక్షతములఁ దరు
లిట్లు రహిమించి దీవన లతిశయిల్ల, నవ్వధూవరులెంతయు నలరి రపుడు 69

చ॥ అరయఁగ నప్పుడా యజునకా ధరణీరమణుండు హాటకాం
బరమణిభూషణంబులును మత్తగజాశ్వరథంబులు న్మనో
హరగతి నట్లనే సహజ కద్భుతలీల సమస్తవస్తువుల్
వరుసగ నిచ్చె నంతటను వావిరిఁ గన్యకళీప్సితార్థముల్ 70

ఉ॥ ఆ జ్యతిదుస్సహప్రబలుఁ డా క్రథకైశికభర్త బంధుతా
పూజ్యతర ప్రసిద్ధియుత భూసురకోటికి విందుఁబెట్టెఁద
త్పార్జ్యతరప్రసిద్ధి దలఁప న్వశమా నెం? యపూర్వభక్ష్యభో
జ్యాజ్యదధిప్రవాహయుత మై వెలసెన్ గర ముత్సవంబునన్ 71

వ॥ మతీయు స్వయంవరాగత సమస్తనృపాలుర కా విదర్భభూ
వరుఁడు ఘనాంబరాభరణ వర్గ మనర్ఘశరీతినిచ్చినన్
సరసులపోలెఁ గ్రమ్మరనొసంగిరి కాన్కనెపమ్మునన్ బహి
స్ఫురణల గూఢ నక్రసరసుల్ వలె గూఢతరాంతరంగులై 72

గీ॥ పోయివచ్చెదమనుచు నాభూవరేణ్యు, లతనిచే నంపకము గాంచి యజుఁడువచ్చు
మార్గమును గాచియుండిరి మత్సరమున, కలహ మొనరించెదమటంచు గర్వమలర 73

గీ॥ అతుల సహజాతపరిణయం బలరఁజేసి, చటులసహజాతతప్రౌఢి సంఘటిలఁగ
భోజరా జాత్మబాంధవాంభోజరాజ, దభినవాంభోజరాజస హాసఘ మెనసి 74

క॥ ఘనతరశుభలీలల న, య్యినవంశవతంస మజాని యిందుమతిన్ సొం
పెనయఁగ సాకేతమునకు, బనుపన్ మది సెంచి వేడ్కఁబయన మొనర్చెన్ 75

గీ॥ తనదుసామ్రాజ్యమహిమకుఁ దగినయట్లు, మతిమతిసకలవస్తుసం పదలు వెలయ
మఱఁదికి విశేషగతిని స-మ్మానగరిమఁ, జాల నొనరించె నప్పుడా జనవరుండు 76

ఉ॥ ఒప్పుగ భోజరాజసతియుత్పలలోచన మంజువాణియున్
గప్పురగంధియిందుమతి గౌఁగిటఁ జేర్చుచు గారవించి యో
యొప్పులకుప్ప? యంచు మధురోక్తి చెలంగ లతాంగికొప్పుపై
నొప్పుకరాంబుజం బెసఁగ నుల్లమువింతవహింప నిట్లనెన్॥ 77

క॥ ఎన్నాళ్లు పెంచినం దుదిఁ, గన్నెలు వేఱొకరిసొమ్ము గా నొనరిచెఁగా
యన్నులినజుఁ డో మతిసం, పన్నా? మాపిఁదిప్రేమమును జెడుసుమ్మీ॥ 78

ఉ॥ నీకెనయైన మంచిమగనిన్ వరియించితివమ్మ! కొమ్మరో
లోకమునందునీకు సరిలోలవిలోచన లెవ్వరమ్మ? య
స్తోకగుణాఢ్య సాంద్రతరశోభనలీలఁ జెలంగి బంధుర
శ్లోకకళత్వమేర్పడ యశస్స్ఫురణన్ విలసిల్లు మెంతయున్॥ 79

సీ॥ నాతోడననినట్లనేతతి నేమైన నత్తతో మేలంబులాడఁబోకు
పడుచుఁదనాన నెప్పటియట్లపాటల నాటలాడు తెల్లుంగులరయఁబోకు

దైవతంబులకం బ్రేఁదలదై తమనిచాల మది నెంచి పతిభక్తి వదలఁబోవు
మహితసంపన్నహేమహేమకుటగీతట్లు మాన్యసాధ్వీశీల మఱవఁబోవు

గీ॥ సకలసౌందర్యసద్గుణసారమూర్తి, యైనఁ దెల్పెదవిప్పుడో యన్నమిన్న!
యుభయకులపావనియనంగ శుభమెసంగ, నలరు మహాచంద్రకాంతాళ్యుతులవినోద॥ 80

క॥ లోకైకపాలకుండు ధ, రాకారుఁ డెన్నంగ రఘుని హో రాజా జయ
శ్రీకాంతుఁ డతనిసుతుఁ డజుఁ, డాకొని చెలఁగితివి పలుకఁగలికిరో బాలా 81

గీ॥ అత్తమామలు మన్నన నాదరింప, మగఁడు నీమీఁదఁ బాలఁ బ్రేమంబు నెరపఁ
జల్లఁదనముగ మిగులవర్ధిల్లుము పుడమి, సకలజనములు వేయినోళ్ళ సన్నుతింప 82

క॥ నందనులఁ జిదసుధర స, నందనులఁ గీర్తివిజిత నందనుల సదా
నందముగఁ గాంచు మెపుడో, యిందుమతీ! సకలజనసమేధాత్మమతీ 83

క॥ అమ్మా! వీరేరే కొమరులు? దే, కొమ్మా! యీతురుల నుండఁ కోటవి దయఁ గై
కొమ్మా! సాకేతమునకుఁ, బొమ్మా యపరంజి మెఱుఁగు బొమ్మా! యనుచున్ 84

గీ॥ వరమణీమయభూషణావళుల నొసంగి, వేదవాదోక్తులను దీవెనల నొసంగ
వదినె లత్తలు ముందుగ నెదురు వచ్చి యుండ, లలన రథమెక్కె మగని కేల్వ్రాల నందనకరి 85

గీ॥ కనకశైలేంద్రశృంగాగ్రమున సురేంద్రు, చెంగట వసించు పౌలోమి చెలువు గాని
యిందుమతి యందుఁ బూర్ణేందుముఖులు, నెసఁగఁ జెల్లఁగ రథము పైఁ జెలఁగెనపుడు 86

సీ॥ గణనీయమణిఘంటికా ఘణఘణనాద బంధురమ్ములు గంధ సింధురములు
తపనీయకేతు వాతవిధూతసురధునీ కల్లోలములు శతాంగములగములు
రమణీయనిజమహా రయనిర్జితమరుత్తు రంగమ్ములైన తురంగమములు
కమనీయవేదండ ఘనకటాహ దళనో ద్వేలాగ్రభటులు మహా వీరభటులు
చటులపటుధాటితోఁ గోట్లసంఖ్యలను గఁ, బటుహకాహాళికా సముత్కట రవంబు
భూనభోంతరమునఁ జాల భోరుకలఁగఁ, గదలె సాకేతనగరమార్గమున నజుఁడు 87

గీ॥ ఆ విదర్భనృపాలుఁడే త్యాదరమున, నజుని వెంట దినత్రయం బనుసరించి
మరలె నధ్యాత్యయంబున సరసిజాక్ష్ప్రవలనఁ గ్రమ్మరు శౌరతా వదుని ప్రవిధి 88

క॥ అటు లా నృపాలసూనుఁడు, కుటిలాలకవేడ్కఁ దోడుకొని చనుచుండఁగాఁ
బటుకోపంబున భూవరు, లటు మార్గంబున నడ్డ వేగ నడ్డంబగుచున్ 89

ఉ॥ కోసలనాథుపై మునుపు కోపముగల్గుటఁ జేసి తత్సుతున్
భాసిత దివ్యమూర్తి నజుఁ బట్టెదమంచుఁ దలంచి దివ్యజా

శాఙ్గశరశోణాక్షి కలకలారవముల్ విలసిల్ల నెంతయున్
జౌసరి చంద్రసైన్యారవ డంబర ఝంబరమెల్ల నిండఁగాఁ 90

మ॥ దనుజానీకవిఖండనోద్ధతమహా దర్పోద్ధతిన్ మించు న
ర్యనిశాతేశుఁబాలిలఁ జండతర దుర్వారోగ్రకాండంబులన్
ఘనతన్ గప్పి తదీయభూరిచతురంగంబుల్ పటాపంచలై
చనఁగా ఘోరధనుర్గుణారవము దిక్చక్రంబులన్నిండఁగన్ 91

వ॥ ఇవ్విధంబునఁ దొలంగియు నొండొరులం బురికొల్పుకొని. 92

సీ॥ మేఘౌండదళనక్ర ద్విపులధనుర్గుణ భూరిధ్వనుల్ దిశల్ భోరుకలఁగ
కాండప్రకాండ రింఖాసముద్ధతరజ స్తతి పద్మజాండభాండంబునిండ
కాంతప్రకాండ పుంఖవిశృంఖలప్రభల్ ఘనమండలాగ్ర సత్కాంతులీనఁగ
పటుభయంకరవీర భటనటత్సింహనా దమ్ములు రోదోంత రమ్ముఁజేరయ
పరయగతిస ప్తవిధమహా సాగరంబు, లేకమైపొంగినట్ల భూలోకపాల
సైన్యములుచుట్టుముట్టైను జల మెలర్ప, రఘుమహారాజతనయుఁ వి రాజితనయు 93

వ॥ ఇట్లనేకబలబలాహకనికరంబులు శరంబులుగురియుచు నమ్మహీభృన్మౌళిం
గప్పిన నతండు. 94

మ॥ అచలస్థైర్యమునం బ్రియావనసమ ర్థామాత్యునిన్ సైనిక
ప్రచయానేకరథాళితో నిలిపి శుంభత్కార్ముకజ్యారవం
బు చతుర్దిక్కులునిండ బాణనికరంబుల్ నించెదత్సేనపై
ఖచరుల్ మెచ్చఁగఁబూరశసంఘవిలస త్కాంతుల్ దివిన్ బర్వఁగన్ 95

గీ॥ అపుడు ద్వంద్వయుద్ధమయ్యెను దద్బల,ద్వయమునకును వీర దైత్యఘోర
రణముభంగి భూరి రజమునింగిఁ జెలంగఁ, గాఢతిమిరభంగి గడలుకొనఁగ 96

క॥ రథి రథిని సాది సాదిన్, రథి సాదిన్ సాది రథిని రొదవ్రించెపఁగన్
బ్రధనమున నెదుర నపుడా,యుధదీప్తులుమింట నినమయూఖము లంటెన్ 97

వ॥ ఇవ్విధంబున నుభయబలంబులు భయంబెడలి తూర్పుపడమటికడలు లెదు
రించువడువున నెడనెడం దడబడక పుడమి గడగడవడంక నదరి యుత్తుంగతురంగ
తరంగసంఘంబులు స్ఫూర్జద్దండవేదండశైలంగధరాధరంబులు పుంఖానుపుంఖశరసంఘాత
విశీర్ణమానభూనభోంతరంబులును, ధవళచ్ఛత్రకేతుచామర కమఠచ్ఛపడిండీరంబులు

కరవాలశైవాలంబును గనుపట్టు సేనాసముద్రంబుదనరఁ దద్యోధపరమహోధైర్యమందా
రమహీధరఘూర్ణమానంబులై యుండుటంజేసి పాలసముద్రంబుమధ్యంబునఁ ఫేనం
బులడరఁ దదీయమథనవేళాసంజాతకంజాతసదనాలాభంబునకై యమ్మహీరమణులు
చక్రగదాద్యాయుధంబులం బరస్పరంబు నాయోధనంబొనర్చునవసరంబున దట్టంబు
గనెగయు ధరాపరాగంబు పరాగసమయంబునఁ బరాగసాన్నిధ్యంబున మందర
శ్మియగు తరణికరణిఁ ధరణినొనర్చిన నంతంత గాఢాంధతమసంబగుటయు నొం
డొరులనెఱుంగక నిజబిరుదాంకంబులును స్వకీయప్రభుచరితంబులును జేర్కొనుచు
గుంతాకుంతి దండాదండి బాహాబాహి కేశాకేశిం బెనంగుచు నితరేతరతిరస్కారం
బులు సింజినీటంకారంబులు నన్యోన్యహుంకారంబులు చెలంగ నాయోధనంబొనర్ప
నఖర్వగర్వధూర్వహసర్వంసహాధీశ్వరులందఱు నొక్కమొగిఁబెక్కువగతూపులం జి
క్కుపఱప నిజసైన్యంబులకభరంబగుటయు నక్కుమారుం డుక్కునంగణంగె. 98

మత్తకోకిల॥ చండకాండపరంపరన్ బటుసామజవ్రజకాండముల్
ఖండఖండములై ధరం దొరఁ గంగఁజేయుచు ఖడ్గకో
దండతోమరకుంతముల్ వితథంబులై పడనేయుచున్
భండనంబొనరించె దైవతపంక్తులెల్లనుతించఁగాన్ 99

మాలిని॥ కెండియు నాపృథివీవరసూనుఁడు వేలనవీనశరావళిచే
నిండినతద్ధరణీపతిసైన్యము నెట్టనభగ్నముఁజేయుచు ను
ద్దండతమించి నితాంతపరాక్రమ తాండవకేళియొనర్చె గుణా
ఖండరవంబెసగంబురఘుస్మరు కైవడి గాఢమహోనిధియై 100

లయగ్రాహి॥ ఒండొరులఁగూడుకొనిచండతరలీల నటు
లుండ నెటుఁబోయెదవుదండిదొరలుండన్
భండనమొనర్చి కనుపండువులుసేతుమని
మెండగు సరోషమతిమండలపతుల్వే
దండఘనకాండమ్ములఖండగతితోనెడప
నిండిరఘునూనుపయిఁ గాండనివహం బు
ద్దండముగ వేసిరి యకాండసమయోజ్జ్వలిత
చండకరఘోరతరకాండముపవేగన్ 101